విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ట్రాక్టర్ బైక్ ర్యాలీ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీ ట్రాక్టర్ బైక్ ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. [illegible]

25న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ.ఎస్.ఎస్.డి.సి) మరియు జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 25వ తేదీన ఉదయం 9:30 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. [illegible] skilluniverse.apssdc.in లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. [illegible] 7981938644, 9848819682 నంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

రంగబాబుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-గన్నవరం : టీడీపీ నాయకులు కసరనేని రంగబాబు దాడి చేసిన వైసీపీ గూండాలను వెంటనే అరెస్టు చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. [illegible]

జనసేన టీడీపీ నాయకుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : బందరు మండలం పోతేపల్లి గ్రామంలో జనసేన తెలుగుదేశం నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. [illegible]

లెనిన్ ఆశయ సాధనే లక్ష్యంగా ...
యువత పనిచేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : లెనిన్ ఆశయ సాధన లక్ష్యంగా యువత పనిచేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ అన్నారు. ఆదివారం లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని [illegible]

ప్రపంచంలో సోషలిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన లెనిన్

విశాలాంధ్ర-గన్నవరం : ప్రపంచంలో సోషలిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి కామ్రేడ్ లెనిన్ అని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి [illegible]

విధులకు హాజరు అవ్వకపోతే తొలగిస్తాం : అంగన్వాడీలకు కలెక్టర్ హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : విధుల్లో జాయిన్ కాని అంగన్వాడీ కార్యకర్తలకు ఈ నెల 22 నుంచి తొలగింపు ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. [illegible]

ఐక్య ఉపాధ్యాయ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 28వ తేదీన జరిగే మొవ్వ టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఐక్య ఉపాధ్యాయ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని [illegible]

అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో మౌలిక, భౌతిక వనరుల కోసం జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. [illegible]

అంబేద్కర్‌ను జగన్‌తో పోల్చడం దుర్మార్గం : కొడాలి

విశాలాంధ్ర-గుడివాడ : ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్ అంబేద్కర్‌ను [illegible]

పల్లెల ప్రమాణ స్వీకారానికి తరలిన కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : [illegible]

మొగిలిచర్ల నాగమణికి అమ్ముల స్మారక పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : [illegible]

అక్కినేనికి సినీ స్వర నీరాజనాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, [illegible]

పట్టు వదలని అంగన్వాడీలు

విశాలాంధ్ర-కూచిపూడి : తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం అంగన్వాడీ సిబ్బంది ఆదివారం సెలవు రోజైనా విడిచిపెట్టక మొవ్వ సిడిపిఓ కార్యాలయం సమీపంలో తమ నిరాహార దీక్షను కొనసాగించారు. [illegible]

'ఆడుదాం ఆంధ్రా' మండల స్థాయి విజేతలు...

విశాలాంధ్ర-కూచిపూడి : "ఆడుదాం ఆంధ్ర" మండల స్థాయి క్రీడా పోటీలను [illegible]

రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారు!

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : [illegible]

టీడీపీ సీనియర్ నాయకుడు 'తాతినేని' మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల : టీడీపీ సీనియర్ నాయకుడు [illegible]

[illegible]

కలెక్షన్ కింగ్..!

- పని చేసిన ప్రతి చోటా వివాదాలే
- అయినా అందలం..
- నెరవేరని స్వచ్ఛ్ సర్వేక్షణ్ లక్ష్యం..
- పరిశీలించి చర్యలు తీసుకుంటాం–సీఎంహెచ్ఓ

విశాలాంధ్ర–విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ 39వ డివిజన్‌లో ఓ శానిటేషన్ ఇనస్పెక్టర్ ఏకంగా గల్లా పెట్టి తెరిచి కలెక్షన్లు దండు కోవటంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. దశాబ్దం క్రితం శానిటేషన్ మేస్త్రీగా పారిశుధ్య విభాగంలో చేరి పై అదికారుల అండదండలతో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా అందలమెక్కి కలెక్షన్ల కింగ్‌గా మారటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అటు కార్మికుల నుండి ఇటు డివిజన్‌లోని వ్యాపారులను నుంచి నెలలా, వారం వారం కలెక్షన్లు దండుకోవటంపై బెంబేలెత్తి పోతున్నారు. అదే మంటే డబ్బులు కట్టి ఇనస్పెక్టర్ నయ్యాను.. అడిగిన కాడికి ఇవ్వకపోతే మీరు వ్యాపారాలు చేయలేరంటూ బహిరంగంగానే బెదిరించటంతో స్థానికులు గగ్గోలు పెతుతున్నారు. ఇక కార్మికులనయితే సరే..సరి. అనారోగ్యంతో ఒక్క రోజు కార్మికులు విదులకు రాకపోయినా వెయ్యి, రెండు వేలు ఇస్తేనే మరుసటి రోజు పని కలిపిస్తారని లేదంటే లేదని..కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిని అందలమెక్కించట వల్లే స్వచ్ఛ్ లక్ష్యం నీరుకారుతోందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామంటున్న వీఎంసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా? లేక ఉదాసీనతగా వ్యవహరిస్తారో వేచి చూడాల్సి ఉంది.

కలెక్షన్ తీరిది..

డివిజన్‌లోని గోరీల దొడ్డి వద్ద ప్రతి ఆదివారం గాడిద మాసం విక్రయించే విక్రయ దారుని వారానికి వెయ్యి రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసలే బేరాలు లేక ఇబ్బంది పడుతున్నామని, అంతిచ్చుకోలేమని అరకిలో మాంసం మాత్రం ఇవ్వగలమని, గతంలో కూడా ఇలాగా తీసుకు వెళ్లేవారని రోజంతా బేరం ఉన్నా అంతరాదని ప్రాదేయపడ్డాడు. అయినా కనికరించకుండా నేను శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌ను నాకున్న అధికారం నీకు తెలుస్నా.. నేను తలుసుకుంటే అడ్రస్ కేకుండా పోతావంటూ ప్రత్యక్షంగా బెదిరించటంతో స్థానికులు అవాక్కయ్యారు. ఇలా ఇదొక్కటే కాదు.. డివిజన్‌లో ఎక్కడ చికెన్, మటన్ షాపులు, చేపలు విక్రయ దారుల వద్దకు వెళ్లి వారం వారం కలెక్టర్ వసూలు చేయటంపై స్థానిక వ్యాపారులు లబోదిబో మంటున్నారు. డివిజన్‌లోని కన్యకా పరమేశ్వరి హాల్ ఎదురుగా ఉన్న ఓ పాత ఇనుప సామాను కొట్టు వద్ద కూడా ఇదే రుబాబు. నెలనెలా మామూళ్లు ఇవ్వకపోతే రోడ్లుపై పారిశుధ్యానికి అవాంతరం కలిగిస్తున్నారని కేసులు రాస్తానని బెదిరిస్తున్నట్లు పేరు చెప్పేందుకు భయపడుతున్న ఓ వ్యాపారి చెబుతున్నారు. ఇవన్నీ ఉదాహరణలు మాత్రమే ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని చెబుతున్నారు. అంతేకాదు డివిజన్‌లో బండిపై చెత్త సేకరించే నలుగురు నుంచి నెలకు రూ.4వేలు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. నెలా నెలా మామూళ్లు ఇస్తేనే బండితో చెత్త సేకరణకు పంపిస్తారని, లేకుండా బరువైన, కష్టంగా ఉండే పనులు అప్పగించి వేదిస్తుండారని కార్మికులు చెబుతున్నారు. అక్కడితో ఆగని సదరు ఇనస్పెక్టర్ కార్మికులు సమ్మెచేసి సాదించుకున్న వేతనం పెంచారు కాబట్టి నెలనెలా తనకిచ్చే రూ.4వేలకు బదులుగా రూ.6వేలు ఇవ్వాలని లేదంటే వేరేవారిని పనికి పురమాయిస్తానని డిమాండ్ చేయటంతో సదరు కార్మికులు మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే అయ్య వసూళ్ల పర్వంపై డివిజన్‌లో కథలు కథలుగా చర్చందుకోవటం విశేషం.

పని చేసే ప్రతి చోటా వివాదాలే

శానిటేషన్‌లో సాదారణ పారిశుధ్య కార్మికుడుగా చేరిన ప్రస్తుత శానిటేషన్ ఇనస్పెక్టర్ నగరంలో ఎక్కడ పని చేసినా అక్కడ గొడవులు, వివాదాలే చోటు చేసుకోవటం విశేషం. అయినా ఉన్నతాదికారులు సదరు ఇనస్పెక్టర్‌ను అందలమెక్కించటంపై స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. గత దశాద్ధం క్రితం కృష్ణలంకలో అనదికార శానిటేషన్ మేస్త్రీగా పని చేసిన సదరు ఇనస్పెక్టర్ నిత్యం కార్మికులు, స్థానికులతో గొడవులుతో వార్తల్లోకి ఎక్కేవాడు. అంతేకాక శానిటేషన్ కార్యాలయంలోనే అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి అడ్డంగా దొరికిపోవటంతో అధికారులు ఇక్కడి నుంచి సింగ్‌నగర్ డంపింగ్ యార్డుకు మార్చారు. అక్కడా కార్మికులు, స్థానికులతో గొడవలు పడి తన్నులు కూడా తిన్నట్లు కార్మికులు చెబుతున్నారు. అయినా తీరు మార్చుకోని సదరు వివాదాస్పద శానిటేషన్ ఇనస్పెక్టర్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని దండుకోవటం, కార్మికుల్లో విబేదాలు సృష్టించి వేదిస్తున్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇలాంటి అదికారుల ఆగడాలను పర్యవేక్షించకపోవటం వల్లే స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో మొదటి ర్యాంకు సాదించలేకపోవటానికి కారణమని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం–సీఎంహెచ్‌వో

39వ డివిజన్‌లోని వ్యాపారస్తులు, కార్మికుల నుంచి మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు వస్తున్న శానిటేసన్ ఇనస్పెక్టర్‌పై వచ్చిన ఆరోపణలను పరిశీలించి చర్యలు తీసుకుంటామదని నగరపాలకసంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి విశాలాంధ్ర ప్రతినిధికి వివరణ ఇచ్చారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ప్రపంచ మానవాళికి స్ఫూర్తి లెనిన్

విశాలాంధ్ర–విజయవాడ(చిట్టినగర్): ప్రపంచ దేశాలలో మానవాళికి స్ఫూర్తిగా లెనిన్ నిలిచారన్నారు. సీపీఐ 51 డివిజన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ మహల్, గంగానమ్మ గుడి వద్ద ఉన్న లెనిన్ విగ్రహానికి పూలమాలలు వేసిన సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరావు నివాళులర్పించారు. అనంతరం కోటేశ్వరావు మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా ఆర్థిక సాంఘిక వ్యవస్థలతో దోపిడీనిండి కొనసాగుతున్న ప్రపంచంలో మేధవులైన మార్క్స్, ఎంగేల్స్ ల చేతులలో రూపొందిన శాస్త్రీయ సోషలిస్ట్ సిద్ధాంతం ఆధారంగా సమ సమాజ స్థాపన పోరాడి ఆచరణలో ప్రపంచ మానవాళికి నిరూపించిన మహానీయుడు అని కొనియాడారు. వీరి ఆశయాలకై అంకిత భావంతో మనమంతా ఉద్యమించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివరావు, డివిజన్ పార్టీ నాయకులు ఆకుల యేసు, సాసుపల్లి శ్రీనివాసరావు, దుర్గాసి రవణమ్మ, వడిసెల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల చలో విజయవాడకు అనుమతి లేదు : సీపీ

విశాలాంధ్ర–విజయవాడ (క్రైం): అంగన్‌వాడీల చలో విజయవాడకు అనుమతిలేదని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వతేదీన అంగన్‌వాడీలు, హెల్పర్స్ అసోసియేషన్ చలో విజయవాడకు పిలుపునిచ్చారన్నారు. అటువంటి కార్యక్రమానికి ఎలాంటి అనుమతిలేదని చెప్పారు. నగరంలో సెక్షన్ 144 యాక్ట్ 30 అమలులో ఉన్నాయని తెలియజేశారు. అంగన్‌వాడీ సమ్మెలను ఆరు నెలల పాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం కొంత మంది అసాంఘిక శక్తులు ఈ ఆందోళనలో చేరి హింసకు పాల్పడే అవకాశం ఉన్నట్లు తెలిసిందన్నారు. నగరంలో 1500 మంది పోలీస్ సిబ్బంది, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, వీడియోగ్రఫీ తదితర ద్వారా పటిష్టమైన నిఘా పెట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. విజయవాడ వైపు వచ్చే వాహనాలు తనిఖీ చేయడం జరుగతోందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మార్క్సిస్టు లెనిన్ సిద్ధాంతం ఆచరణీయం

విశాలాంధ్ర–విజయవాడ (గాంధీనగర్) : సమాజం తోపాటు మార్క్సిజం కూడా నిరంతరం అభివృద్ధి చెందుతుందని ఆచరణాత్మకంగా నిరూపించిన గొప్ప కమ్యూనిస్టు మహోపాధ్యాయులలో లెనిన్ ఒకరని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. ప్రసాద్ అన్నారు.న్యూడెమోక్రసీ పార్టీ నగర కమిటీ అధ్వర్యంలో గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కె.పోలారి అధ్యక్షతన జరిగిన లెనిన్ శత వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ లెనిన్ సామ్రాజ్యవాద యుగానికి మార్క్సిజాన్ని అన్వయించి అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ సమాజాలలోనే కాకుండా సామ్రాజ్యవాద బలహీనమైన లింకుగా ఉన్న అభివృద్ధికాని వెనుక బడ్డ పెట్టుబడిదారీ దేశాలలో కూడా శ్రామిక వర్గ విప్లవాలు విజయవంతం అవుతాయని చెప్పడమే కాకుండా రష్యాలో విప్లవాన్ని విజయవంతం చేసి రష్యాలో 1917లో సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పరచాడని అన్నారు.లెనిన్ సిద్ధాంత కర్తగా,అచరణ వాదిగా, కమ్యూనిస్టు జీవిత విలువల్ని అనుసరించిన నాయకునిగా కమ్యూనిస్టులకు ఆదర్శంగా నిలిచాడు అని గుర్తుచేశారు.విప్లవ కాలంలో కఠినమైన అజ్ఞాత జీవితం,ప్రవాస శిక్షలు అనుభవిస్తూ కార్మిక ఉద్యమాలను నడిపించాడని, ఎప్పటికప్పుడు సరైన మార్గదర్శకాలు అందిస్తూ విప్లవ విజయానికి మార్గం వేశాడని అన్నారు. లెనిన్ జీవన విధానం కష్టకాలంలో ఏ విధంగా జీవించాడో విప్లవ అనంతరం కార్మికవర్గ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశాధ్యక్షునిగా కూడా అదే పద్ధతిలో అంతే నిరాడంబరంగా ప్రజల జీవన పరిస్థితుల స్థాయిలో తానుకూడా జీవించాడని చెప్పారు. ఆయన విప్లవోద్యమం ఎంత అగ్రహోగ్రంగా ఉద్యమించాడో ప్రజల పట్ల అంతకు రెట్టింపు స్థాయిలో మానవతావాదిగా లెనిన్ వ్యవహరించిన ఆచరణను ఉదాహరణలతో సహా వివరించారు. లెనిన్ సిద్ధాంతం, ఆచరణ, విప్లవ విలువల జీవన పద్ధతులు కమ్యునిస్టులందరికీ ఆచరణీయం అన్నారు. లెనిన్ వలె భారతదేశ కమ్యునిస్టు విప్లవ పార్టీలు కూడా మార్క్సిజాన్ని భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వఇంచుకోవాలని, వివిధ వర్గ సమస్యలతో పాటు కుల సమస్య కూడా ప్రత్యేకంగా ఉన్నదని వీటిని అధ్యయనం చేసి అన్ని పీడిత వర్గాలను విప్లవంలో సమీకరించి విప్లవ విజయవంతం చేయడం లెనిన్ కి అర్పించే నిజమైన నివాళి అని ప్రసాద్ పేర్కొన్నారు. పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. గంగాభవాని మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యం లేకుండా ఏ దేశంలో అయినా విప్లవం విజయవంతం కాదని లెనిన్ చెప్పడమే కాకుండా ఆచరణలో అందుకు కృషిచేశాడని తన భార్య కృపస్కాయ కూడా విప్లకారినిగా జీవించిందని చెప్పారు. మహిళలను విప్లవొద్యమంలోకి ప్రోత్సహించడం కూడా అత్యంత అవసరం అని గుర్తుచేశారు. ఈ సభలో ఇఫ్టూ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రవిచంద్ర, పిడీఎస్యు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐ.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ వర్ధంతి

విశాలాంధ్ర–ఏ కొండూరు : ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి యావత్ మానవాళికి విముక్తి ప్రదాత వి.ఐ. లెనిన్ అని సీపీఐ ఎ కొండూరు మండల పార్టీ కార్యదర్శి మేకల డేవిడ్ అన్నారు ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం జాతీయ రహదారిపై చీమలపాడు నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అమరవీరుల సీపీఐ స్మారక స్థూపం వద్ద ప్రప్రథమ సోషలిస్టు ఉద్యమ నిర్మాత వి ఐ లెనిన్ నూరువ వర్ధంతి సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ శ్రేణులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డేవిడ్ మాట్లాడుతూ కార్మికులను కర్షకులను సమీకరించి విప్లవాన్ని విజయవంతం చేసిన వీ.ఐ లెనిన్ గొప్ప దార్శనికుడని ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి ఆధ్యుడని నేటికి ఎర్రజెండా నీడలో కోట్ల మంది జీవిస్తున్నారని అటువంటి మహానేతను నూరవ వర్ధంతిలో జ్ఞప్తికి తెచ్చుకొని ఆయన చూపిన బటలో నడవాలని ఆయన అన్నారు లెనిన్ స్ఫూర్తితో భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది అని దేశ స్వతంత్రం కోసం పోరాడిందని స్వతంత్ర ఫలాలు పేదలకు అంది ఆక్రమంలో కులాల పేరుతో మతాల పేరుతో ప్రాంతాల పేరుతో విభజించి ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ మతవాదులు పరిపాలిస్తున్నారని ఇటువంటి ప్రమాదకర శక్తులతో అప్రమత్తంగా ఉండాలని డేవిడ్ ప్రజలకు పిలిపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ కరీముల్లా నాగేశ్వరరావు అర్జున్ రావు ఎస్ కే వాహిద్ ఉమ్మడి గోపిరాజు ఎస్ కే బాబు ఎం సీతారామయ్య జంగా శేషయ్య. పంబి చిన్న తదితరులు పాల్గొన్నారు

మానవ మెదడును కదిలించిన లెనిన్

విశాలాంధ్ర–విజయవాడ(తిరువూరు) : మార్క్స్ తదనంతరం విప్లవ కార్మిక ఉద్యమం ప్రపంచానికి అందించి 20వ శతాబ్దంలో ప్రపంచ గమనాన్ని, కోటానుకోట్ల మానవ మెదడులను కదిలించిన,ప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత గొప్ప మేధావి వీఐ లెనిన్ అని సీపీఐ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య అన్నారు. లెనిన్ వర్ధంతి సందర్భంగా తిరువూరు సుంకర వీరభద్రరావు భవన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనంత జన సమూహాలను ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం చేసిన పేరు లెనిన్ అన్నారు. జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా జరిగిన విప్లవ పోరాటం విజయవంతమై, అక్టోబర్ విప్లవంగా ప్రపంచ ప్రసిద్ధికి ఎక్కిందని చెప్పారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ, లాంటి రచనలు ఆనాటి ప్రపంచ కార్మికోద్యమ, ప్రజాస్వామిక విప్లవోద్యమ కార్మికులకు దారి చూపించేది దివిటీలయ్యాయని అన్నారు. సామ్రాజ్యవాదం పెట్టుబడి దారి విధానపు అత్యున్నత దశ' అనే రచన ఈనాటికి ప్రపంచ ఆర్థిక సిద్ధాంతాలలో అరుదైన రచనగా ఉందన్నారు. మానవజాతి మనుగడ కొనసాగినంత వరకు దోపిడీ ,పీడనలు తొలగిపోయి, ఎటువంటి వివక్షతకు తావు లేని సమ సమాజం ఆవిష్కృతమయ్యే వరకు లెనిన్ అనే మూడు అక్షరాలు యావత్ సమాజాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే. నాగుల మీరా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ తిరువూరు నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు ఎస్‌కే మీరా కార్పెంటర్, పాలకుర్తి సునీల్, సత్యం, వల్లపు మురళి, అయినాల ముత్తయ్య, భత్తుల వెంకటేష్, ఎస్.కె హసన్ తదితరులు పాల్గొన్నారు.

ఐడిబీఐ బ్యాంక్‌కు వడ్డీ ఆదాయ పన్ను

విశాలాంధ్ర–విజయవాడ (వన్ టౌన్) : ప్రస్తుతం ఎస్ఐసీ ఆధీనంలో ఉన్న ఐడీ బీఐ బ్యాంక్.. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో రూ.1,458 కోట్ల లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్స రంలో ఇదే కాలానికి గడించిన రూ.927 కోట్ల లాభంతో పోలిస్తే 57 శాతం వృద్ధిని నమోదు చేసింది. మొండి బకాయిల కోసం కేటాయింపులు తగ్గుముఖం పట్టడం తో పాటు వడ్డీ ఆదాయం మరింత మెరుగు పడటం బ్యాంక్ లాభం పుంజుకునేందుకు తోడ్పడ్డాయి. గడిచిన మూడు నెలల్లో బ్యాంక్ వడ్డీ ఆదాయం రూ.6,541 కోట్లకు పెరిగింది. కాగా, 2022 డిసెంబరు 31 నాటికి 13.82 శాతంగా ఉన్న మొండి బకాయిలు లేదా గ్రాస్ ఎన్పీఏల నిష్పత్తి.. 2023 డిసెంబరు చివరి నాటికి 4.69 శాతానికి దిగివచ్చింది. నికర ఎన్పీఏలు సైతం 1.08 శాతం నుంచి 0.34 శాతానికి తగ్గాయి .

ఘనంగా బాల త్రిపుర సుందరి జయంతి

విశాలాంధ్ర–విజయవాడ (వన్ టౌన్): ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,బాలా త్రిపురసుందరి ఉపాసకురాలు ఉప్పులూరి భారతి మాత 69 వ జయంతి సందర్భముగా డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణ పురం మారుతి గ్యాస్ కంపెనీ ఆవరణ లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,తొలుత మారుతి ప్రసన్న జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు,ముఖ్య అతిధులుగా విశ్రాంత బి ఎస్ ఎన్ ఎల్ డి ఈ ఉప్పులూరి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రముఖ బాలాత్రిపుర సుందరీదేవి ఉపాసకురాలు భారతి మాత జయంతి జరుపుకోవడం సంతోషం అని అన్నారు,ఈ కార్యక్రమంలో కే రామ మోహన రావు,నిట్ట సత్యనారాయణ,ట్రేడ్ యూనియన్ నేత టి వి రమణ మూర్తి ,వేమూరి సంతోష్,సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,గుర్రం ఏడు కొండలు,కొండా య గుంట రాము,వి.విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు,టి వి రమణ మూర్తి సమన్వయ కర్త గా వ్యవహరించారు.

నేడు వాణిజ్య సంస్థలకు మధ్యాహ్నం వరకు సెలవు

విశాలాంధ్ర–విజయవాడ (గాంధీనగర్) : అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా విజయవాడ నగరంలోని వ్యాపారస్తులందరూ ఈ నెల 22 (సోమవారం) వాణిజ్య సంస్థలన్నీ మధ్యాహ్నం రెండు గంటల వరకు మూసివేసి అయోధ్య రామునికి సంఘీభావం తెలియజేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు కె. విద్యాధరరావు ఆదివారం ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు

కంచికచర్ల సీఐ కాత్యాయని బదిలీ

విశాలాంధ్ర–కంచికచర్ల: కంచికచర్ల సెబ్ శాఖకు చెందిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐగా విధులు నిర్వహిస్తున్న కాత్యాయని బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నూతన ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐగా తాడేపల్లిగూడెం చెందిన సత్యనారాయణను నియమించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి సాధారణ పరిధిలో భాగంగా కంచికచర్ల వీరులపాడు మండలానికి చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు ఇద్దరు బదిలీ అయ్యారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర–ఇబ్రహీంపట్నం : బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వర్గం ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత స్వర్గం వెంకట దుర్గారావు ప్రకటించారు. కొండపల్లి లోని స్వర్గం ఫ్యామిలీ రెస్టారెంట్ ఆవరణ లో సోమవారం 2 వేల మందికి అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా తమ వంతు గా చిన్న కార్యం తలపెట్టమని ప్రతి ఒక్కరూ హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

మంచినీరు అందిచండి సారూ

వైఎస్సార్ కాలనీలో మహిళల నిరసన

విశాలాంధ్ర–విజయవాడ (వన్‌టౌన్): తాగునీటి సమస్య పరిష్కరించాలని వైఎస్సార్ కాలనీ మహిళలు రోడ్డెక్కారు. గత వారం క్రితం కలెక్టర్‌కు స్పందనలో మంచినీటి సమస్య పరిష్కారించాలని చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఆదివారం విజయవాడ వైఎస్సార్ కాలనీ రోడ్డు మొదట ఖాళీ బిందెలతో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అక్కడి నుంచి వైఎస్సార్ కాలనీ రింగ్ రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేశారు. తాగునీటి సరఫరా జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఆవేదన చెందారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టు ఎన్నిసార్లు తిరిగినా ఫలితం దక్కలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు ఆరగంట సేపు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగింది. అధికారులు వెంటనే అక్కడి చేరుకుని మహిళలతో మాట్లాతారు వెంటనే సమస్య పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

వైసీసీ అడ్డా సెంట్రల్ : వెలంపల్లి

విశాలాంధ్ర–విజయవాడ (వన్‌టౌన్): వైసీపీ అడ్డా సెంట్రల్ నియోజకవర్గామని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన నియోజకవర్గంలో గడపగడకు వెలంపల్లి శ్రీనివాస్ అనే నినాదంతో 64వ డివిజన్‌లో ప్రారంభించారు. తొలుత కంద్రిక నూజీవిడు రోడులో గల కనకదుర్గ దేవాలయంలో దర్శించుకుని కార్యక్రమం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇస్తూ ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా జగన్ ప్రథకాలు అకర్షితులైన ప్రతి ఒక్కరూ జగన్ వైపే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇద్దరు కలిసి నియోజకర్గంలో పనిచేస్తామన్నారు. టీడీపీని ఏ అభ్యర్థిని తీసుకువచ్చిని సెంట్రల్ నియోజకవర్గంలో మరోసారి వైసీపీ గెలుపే లక్ష్యంగా విష్ణు, తాను కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో 25 వేల మెజారిటీతో గెలుస్తామన్నారు. ఉమా, టీడీపీ రౌడీయిజానికి భయపడే పరిస్థితి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకుని ఎన్నికల్లో దిగుతుందన్నారు. సీఎం జగన్ సింగల్‌గా పోటి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా, ఫైబర్ కార్పొరేషన్ ఛైర్మన్ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శైలజా రెడ్డి, తదితర వైసీపీ నేతలు పాల్గొన్నారు.

లెనిన్‌కు వామపక్షాలు ఘన నివాళి

విశాలాంధ్ర–విజయవాడ : సమాజ మార్పుకు మార్క్స్ సిద్ధాంతాంతో సాధ్యమని నిరూపించిన ప్రపంచ మేధావి వీఐ లెనిన్‌కు వామపక్షాల నేతలు ఘనంగా నివాళులర్పించారు. కార్లమార్క్స్–ఎంగెల్స్–లెనిన్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో వీఐ లెనిన్ శత వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని లెనిన్ విగ్రహం వద్ద ఆదివారం ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ప్రోగ్రెసీవ్ ఫోరం నాయకులు బుడ్డిగ జమిందార్, ప్రజాశక్తి బుక్ హౌస్ జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరబద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు అప్పురబోతు రాము, తూనం వీరయ్య, దోనేపూడి సూరిబాబు, కొట్టు రమణరావు, సీపీఐ నాయకులు కేఆర్.ఆంజనేయులు, కంచర్ల నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎల్.సాయికుమార్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంక దుర్గారావు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బంక ఝాన్సీ లక్ష్మీ, నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి తదితరులు లెనిన్ విగ్రహానికి నివాళులర్పించారు.

అందరినీ కలుస్తూ... ఆత్మీయంగా పలకరిస్తూ...

విశాలాంధ్ర–విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ షేక్.ఆసీఫ్ ప్రజలను కలుస్తూ ఆత్మీయంగా పలకరించారు. ఆదివారం విజయవాడ సామారంగం చౌక్ ప్రాంతంలో ప్రజలను కలిశారు. ఆత్మీయ సమావేశాలు నిర్వహించడంతో పాటు తిరుగుతూ ఆప్యాయంగా పలకరించారు. నిరంతర అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, జైన్ కార్పొరేషన్ ఛైర్మన్ మనోజ్ కొటారి, రమణ, కొరగంజి భాను, దాడి జగన్, మండలి శ్రీను, బత్తుల పాండు, సరగడ శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు వైసీపీ సన్నాహక సమావేశం

విశాలాంధ్ర–విస్సన్నపేట టౌన్: రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సోమవారం విస్సన్నపేటలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. స్థానిక పుట్రేల రోడ్డులో నిర్వహిస్తున్న ఈ సభకు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన నల్లగట్ల స్వామిదాస్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారన్నారు. సాయంత్రం 3గంటలకు జరిగే ఈ సభకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులంతా హాజరు కావాలని ఆయన కోరారు.

షర్మిల సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

విశాలాంధ్ర–విస్సన్నపేట టౌన్: వైఎస్ షర్మిల ఏపీసీసీ అధ్యక్షురాలిగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విస్సన్నపేట నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తరలి వెళ్లారు. డీసీసీ నాయకుడు ఎల్‌వి.వెంకట్రావు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పగుట్ల శాంతభూషణం ఆధ్వర్యంలో వీరు సభా కార్యక్రమానికి హాజరయ్యారు.

CHANGE OF NAME

I, **SRINIVAS RAO THOTA** (Old name) **S/o T.DURGA RAO** Resident of Door No. 7-202,B/S Tirumala Nilayam, N/R BSNL Office, Poranki, Vijayawada-521137. A.P., I have Changed my name as **SRINIVASA RAO THOTA** (New name) **S/o T.DURGA RAO.** Hereafter my name is Known as **SRINIVASA RAO THOTA** (New name) **S/o T.DURGA RAO.**